కర్నూలు | నంద్యాల
వార్త
1 సెప్టెంబర్ , 2023 శుక్రవారం పేజీలు 4

## ఉత్సవాలలో పాల్గొనేందుకు మంత్రాలయం విచ్చేసిన గవర్నర్

**- ఘనంగా స్వాగతం పలికిన శ్రీమఠం, ప్రభుత్వ అధికారులు**
**- ఎస్పితో గౌరవ వందనం స్వీకరణ - గవర్నర్‌కు ఆర్థికమంత్రి ప్రత్యేక స్వాగతం**





**మంత్రాలయం, ఆగస్టు 31, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో జరుగుతున్న శ్రీరాఘవేంద్రస్వామి 352వ సప్త రాత్రోత్స వాలలో పాల్గొనేందుకు రాష్ట్ర గవర్నర్ నజీర్ అహ్మద్ గురువారం మంత్రాలయం విచ్చేశారు. వీరికి శ్రీమఠం, ప్రభుత్వ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఎస్పి కృష్ణకాంత్ ఆధ్వర్యంలో గవర్నర్‌కు గౌరవ వందనం స్వీకరించారు. రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రత్యేకంగా గవర్నర్‌ను స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం మంత్రాలయంలో నూతనంగా నిర్మించిన నరహరి తీర్థ వసతిగృహంలో విశ్రాంతి తీసుకున్నారు. వీరివెంట డిఎస్పి సీతారామయ్య, సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, తహశీల్దార్ చంద్రశేఖర్, శ్రీమఠం అధికారులు ఎస్‌కె శ్రీనివాసరావు, ఐపి నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.

## శ్రీశైలం వ్యాపార దుఖాణాల్లో.. అగ్ని ప్రమాదం..!

**: 12 దుఖాణాలు దగ్గం,2 దుఖాణాలు పాక్షికం**
**: అదికారులను అప్రమత్తం చేసిన ఈఓ లవన్న**
**: సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఏమ్మేల్య్ శిల్పా**
**: అగ్నిప్రమాదానికి గల కారణలపై కమిటి ఆరా..**



శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు31, ప్రభాతవార్త శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో బుదువారం ఆర్ధరాత్రి సమయం 2 గంటల సమయంలో ఆకస్మత్తుగా శ్రీశైలందేవస్థానంకు చెందిన లలితాంభిక వాణిజ్య సముదాయం ఎల్ బ్లాక్‌లోని వ్యాపార దుఖాణాల్లో మంటలు చెలరేగి సుమారు 12 దుఖాణాలు పూర్తిగా ఆగ్నికి ఆహుతి అయిపోయాయి. మరో 2 దుఖాణాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. దుఖాణాల్లో మంటలు చెలరెగుతున్నాయని సమాచారం తెలుసుకున్న శ్రీశైలందేవస్థానం ఈఓ ఎస్.లవన్న వెంటనే దేవస్థానం అధికారులను, అగ్నిమాపకశాఖ అధికారులను అప్రమత్తం చేసి సంఘటన స్థలికి చేరుకోని పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేసి ఘటనకు గల కారణా లను అడిగి తెలుసుకున్నారు. వ్యాపార దుఖాణాదారుల వివరాల మేరకు కరెంటు ష్యార్ట్‌సర్కిట్ కావడంతో దుఖాణాలకు నిప్పంటుకున్నట్లు బాది తులు తెలుపుతున్నారు. ఈక్రమంలోనే దుఖాణాల్లో ప్రమాద విషయం తెలుసుకున్న శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మేల్య్ శిల్పాచక్రపాణి రెడ్డి హుటాహుటినా శ్రీశైలంకు చేరుకోని ట్రస్ట్‌బోర్డు సభ్యులతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. తదుపరి 14 దుఖాణాల బాధితులతో ఏమ్మేల్య్ వివరాలు అడిగితెలుసుకున్నారు. కాగా భాదితులకు ఒక్కొక్కరికి తాను వ్యక్తిగతంగా రూ.20 వేల రూపాయల...

2లో

# భూ పంపిణీకి.. అడ్డంకులు..!

- **భూ పంపిణీతో 10వేల కుటుంబాలకు ఉపాధి అవకాశం**
- **అధిక శాతం సాగుకు అమోదయోగ్యమైన భూములే ..**
- **ఇప్పటికే సాగులో వున్న వారు సైతం దరఖాస్తులు**
- **భూ పంపిణీ జరిగితే పేద, మధ్యతరగతి ప్రజలకు భరోసా**
- **లైమ్‌స్టోన్ భూములంటూ కోర్టుకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే బీసీ**
- **బీసీ జనార్ధనరెడ్డి తీరుపై సర్వత్రా విమర్శలు ..**



**కొలిమిగుండ్ల మండలంలో ఎసైన్డ్ భూముల పంపిణీ చేపట్టరాదంటూ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి కోర్టుకు వెళ్లడంపై జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం ఎసైన్డ్ భూ పంపిణీ చేపడుతుందన్న ఆశతో కొలిమిగుండ్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన ప్రజలు ఇప్పటికే పెద్ద ఎత్తున ఎసైన్డ్ భూముల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. స్థానిక అధికారులు సాగుకు అమోదయోగ్యమైన భూములు గుర్తించి, దరఖాస్తులను ఉన్నతాధికారులకు నివేదిస్తూ, భూపంపిణీకి రంగం సిద్ధం చేశారు. ఈదశలో సామాన్య మధ్యతరగతి ప్రజల నోట్లో మట్టి కొడుతూ భూ పంపిణీకి అడ్డుపుల్ల వేయడం పట్ల మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.**



**కొలిమిగుండ్ల, ఆగస్టు 31, ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే బీసీ ఎసైన్డ్ భూ పంపిణీపై కోర్టుకు వెళ్లడంతో, భూ పంపిణీపై పలు ఆంక్షలు విధిస్తూ కోర్టు తీర్పు చెప్పిందన్న విషయం గురువారం పత్రికల్లో రావడం కొలిమిగుండ్ల మండల ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగించింది. అమ్మా పెట్టదు అడుక్కు తిన్నివ్వదు అన్నచందంగా, వారి హాయాంలో ఎలాగూ ప్రజలకు భూములు, ఇళ్ల స్థలాలు పంపిణీ చేయలేదు. కనీసం వైసీపీ ప్రభుత్వం, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఎంతో శ్రమకోర్చి భూ పంపిణీకి సిద్ధం చేస్తే దాన్ని కూడా అడ్డుకోవడం ఎమిటంటూ మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే పారిశ్రామిక ప్రగతి అంటూ..

2లో

## వైభవంగా చౌడేశ్వరీ దేవి.. జ్యోతి ఉత్సవాలు..!

**- గగ్గుర్పొడిచే విన్యాసాలు.. ముఖానికి కత్తులు, సూదులు..**



**కోసిగి, ఆగస్టు 31, ప్రభాతవార్త** మండల కేంద్రమైన కోసిగిలోని సిద్దప్ప పాలెం, కడపాలెం నందు ఉన్న శ్రీ చౌడేశ్వరీ దేవి 125వ జ్యోతి ఉత్సవాలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి.. తొగట వీర క్షత్రియ కుల బాంధవ్యుల ఆధ్వర్యంలో తెల్లవారు జాము 4 గంటల నుండే జ్యోతి ప్రజ్వాలనతో ఉత్సవాలు ప్రారంభించారు. అనంతరం గ్రామ పుర వీదుల గుండా ఈ జ్యోతి ఉత్సవాలను ఊరేగించి దేవాలయం చేరుకుని భక్తులు నైవేద్యం సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు, యువకులు చేసిన విన్యాసాలు గగ్గుర్పొడిచాయి.. మహిళలు తమ ముఖాలకు, చెంపలకు సూదులు గ్రుచ్చుకుని ఊరేగింపులో విన్యాసాలు ప్రదర్శించారు. అలాగే యువకులు సైతం కొబళే..కొబళే.. అంటూ నినాదాలు చేసుకుంటూ కత్తులను, పొడవాటి కడ్డీలను గొంతుకు, మెడకు, తలకు గ్రుచ్చుకుని తమ భక్తి పారవస్యాన్ని చాటుకున్నారు. ముఖ్యంగా పదునైన చురకత్తు లతో విన్యాసాలు చేస్తూ అమ్మవారి భక్తి పారవశ్యంలో మునిగారు.. అంతేకాక ఒకరిపై ఒకరు పల్లకిని మోసుకుంటు విన్యాసాలు ప్రదర్శించారు. సాయంత్రం దేవాలయంలో అమ్మవారికి భక్తితో భజనలు చేసి తమ భక్తిని చాటుకున్నారు..



## కుక్కల స్వైర విహారంపై కౌన్సిల్‌లో రచ్చ..రచ్చ..!

**- అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం**
**- మాది చేతల ప్రభుత్వం..వైస్ ఛైర్మన్**
**- కౌన్సిల్‌కు కొంతమంది కౌన్సిలర్లు డుమ్మా**



2లో

**ఎమ్మిగనూరు క్రైం, ఆగస్టు 31ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలో కుక్కల స్వైర విహారం, చిన్న పిల్లల పై దాడి విషయంలో గురువారం మునిసిపల్ ఛైర్మన్ అధ్వర్యంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో అధికార, ప్రతి పక్ష నాయకుల మధ్య మాటల యుద్ధం నెలకొంది. అజెండా అంశాలను ఆమోదించిన అనంతరం వైస్ ఛైర్మన్ నజీర్ ఆహ్మద్ మాట్లాడుతూ పట్టణంలో కుక్కల స్వైర విహారం, దాడి వాస్తవమేనని, ఇది భాదకరమైన అంశమేనని, కానీ మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి అధికారులు చర్యలు చేపట్టడం లేదని వ్యాఖ్యానించడ ం సమంజసం కాదని, అలాగే కమీషనర్ వైసిపి కండువా కప్పుకొని కౌన్సిలర్‌గా పోటీ చేయాలని వాఖ్యాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు కమీషనర్ సంపత్ కుమార్ ఇలాగే పని చేశారా..?అని గుర్తు చేస్తూ మీ పనుల వల్ల ప్రస్తుతం కోర్టు కేసులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే ఇంటి ముందు రోడ్డు వేస్తే విమర్శిస్తారా..టిడిపి ప్రాతినిధ్యం వహించే 21, 4 వార్డులో అభివృద్ధి చేసిన ఘనత మా ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డికే దక్కుతుందన్నారు. త్వరలోనే మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి ఇంటి ముందు కూడా రోడ్డు వేస్తామని, టెండర్ ప్రక్రియ పూర్తి అయిందని తెలిపారు. 14వ ఆర్థిక సంఘం నిధుల కాలంలో మీ ప్రభుత్వం అధికారంలో ఉంది కదా ఎందుకు అభివృద్ధికి నిధులు వినియోగంపై దృష్టి ఎందుకు సారించ లేదని ఎద్దేవ చేశారు. ఇక కుక్కల విషయంలో అధికారులు చర్యలు తీసుకున్నారని దాదాపు వంద కుక్కలకు స్టెరిలైజేషన్ ద్వారా సంతానోత్పత్తి కలుగ కుండా ఆపరేషన్ చేయించారని, లంపీ వైరస్ సమయంలో కూడా పశువులకు టీకాలు వేయించిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు.

## విద్యుత్ కోతలపై.. రోడ్డెక్కిన రైతులు..!

**: సమయపాలన లేకుండా ఎడాపెడా పవర్ కట్**





2లో

**జూపాడుబంగ్లా, ఆగస్టు 31, ప్రభాతవార్త** వర్షాకాలంలో ఎడాపెడా విద్యుత్ కోతలు నేపథ్యంలో గురువారం జూపాడుబంగ్లా మండలంలోని మండ్లెం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రైతులు ఆందోళన నిర్వహించారు. కరెంట్ కోతలపై రైతులు ఆందోళన ఉద ృతం చేశారు, గత కొన్ని రోజులుగా సబ్‌స్టేషన్లను ముట్టడిస్తున్నా అధికారులు స్పందించకపోవడంతో రైతులు కర్నూల్ -గుంటూరు జాతీయ రహదారిని దిగ్బందించారు. దీంతో 4 కిలో మీటర్ల మేర మూడు గంటల పాటు ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వ్యవసాయానికి 9 గంటలు ఇస్తామని..

# శ్రీమఠంలో ఘనంగా.. పూర్వారాధన వేడుకలు..!

**- బృందావనానికి అహోబిలం శేషవస్త్రాలు సమర్పణ**
**- సాదరంగా ఆహ్వానించిన పీఠాధిపతి**
**- బృందావనానికి ప్రత్యేక పూజలు**
**- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**









మంత్రాలయం, ఆగస్టు 31, ప్రభాతవార్త: దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి 352వ సప్త రాత్రోత్స వాలు శ్రీమఠంలో ఘనంగా జరుగుతున్నాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ ఉత్స వాలను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహిస్తున్నారు. ఈ ఉత్స వాలలో భాగంగా గురువారం పూర్వారాధన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా స్వామివారికి వేకువ జామునుండే సుప్రభాతసేవ, నిర్మల విసర్జనసేవ, రాయర పాదపూజ. అష్టోదకం, కనకాభిషేకం, పంచామృతాభిషేకం, పల్లకిసేవ, ఊంజల్‌సేవ, మూలరాముల పూజలు చేశారు. అదే విధంగా ప్రవచనాలలో భాగంగా ప్రవచన మంటపంలో బెంగళూరు పట్టణానికి చెందిన విద్వాన్ తిరుమలాచార్ కులకర్ణి చేసిన ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది. అనంతరం స్వామివారిని చెక్క, వెండి, స్వర్ణ రథోత్స వాలపై ఉంచి అశేష భక్తులమధ్య ఊరేగించారు. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు: శ్రీ రాఘవేంద్రస్వామి 352వ ససప్త రాత్రోత్స వాలలో భాగంగా శ్రీమఠంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. హుబ్బళ్ళి పట్టణానికి చెందిన విద్వాన్ బాలచంద్ర నకోడ్ చేసిన హిందుస్థాన్ సంగీత కచేరి కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అలాగే బెంగళూరు పట్టణానికి చెందిన శ్రీమతి అలక దేశ్‌పాండే, శ్రీమతి ఉపాసన చేసిన భరతనాట్యం నృత్యం అలరించింది. డిఎస్పి సీతారామయ్యయ్య, సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ వేణుగోపాల్‌రాజు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత, పండిత కేసరి రాజా ఎస్ గిరియచార్, ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, పిఆర్ఓ వ్యాసరాజాచారి, ద్వారపాలక అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు..దేశానికే ఆదర్శం..!

**- జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తాం**
**- ఏరూరు గ్రామానికి సంక్షేమ పథకాల ద్వారా రూ.7కోట్ల63లక్షలు లబ్ది**
**- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం**



**ఆలూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు..దేశానికే ఆదర్శమని..రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. గురువారం ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండల పరిధిలోని ఏరూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మంత్రి జయరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు పూలమాలతో మంత్రికి ఘనస్వాగతం పలికారు. ముందుగా గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని మంత్రి జయరాం రిబ్బన్‌కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ మహాత్మ గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమైందన్నారు. గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో 534సర్వీసులను అందించి సత్వర చర్యలు చేపట్టి ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేవిధంగా గ్రామసచివాలయ వ్యవస్థ, వాలంటరీ వ్యవస్థ పనిచేస్తున్నాయన్నారు. ఫింఛన్, తాగునీరు, రేషన్, ఇంటిపట్టాలు కావాలన్నా, సివిల్ పనులకు సంబంధించి, వైద్యం, రెవెన్యూ, శిశు సంక్షేమం తదితర సేవలు ఇలాంటివి ఎన్నో గ్రామ సచివాలయాల్లో అర్జీ పెట్టుకున్న 72గంటల్లోనే సమస్యను పరిష్కరిస్తారన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్కరు తమకు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందలేదని భాదపడే సమస్య ఇకపై ఉండరాదన్నారు. ప్రతి పేదవాడి మొహంలో చిరునవ్వు చూడాలన్నదే ఈ ప్రభుత్వ ఏకైక లక్ష్యమన్నారు. ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఈ గ్రామ సచివాలయాలను ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా సచివాలయ సిబ్బంది చర్యలు తీసుకోవాలని మంత్రి సిబ్బందికి సూచించారు. అనంతరం గ్రామంలో గడప గడపకు కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ఏప స్థాయిలో ఏప వర్గాలకు చెందుతున్నాయో ఏ మాత్రం అందుతున్నాయి అన్న అంశంపై మంత్రి ఆరాతీసి అడిగి తెలుసుకున్నారు. సిఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలైన నవరత్నాలు తదితర అంశాలు ప్రజాధారణ పొందుతూ ప్రజల్లో జగన్‌పై నమ్మకం కుదిరించుకుంటూ అభివృద్ధి వైపు పయనిస్తున్నారన్నారు. పాఠశాలల అభివృద్ధి కోసం నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి మహార్థశ కల్పించారన్నారు. ఏరూరు గ్రామానికి సంక్షేమ పథకాల ద్వారా రూ.7కోట్ల63లక్షలు అర్హులైన వారికి లబ్ది చేకూరిందన్నారు. రూ.20లక్షలు గ్రామ సచివాలయ నిధులతో గ్రామంలో డ్రైనేజీలు, రోడ్ల కొరకు ప్రణాళికలు సిద్ధం చేసి పనులు ప్రారంభించాలని అధి కారులను ఆదేశించారు. మంత్రి జయరాం, మంత్రి సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు, ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ గుమ్మనూరు నారా యణ, ఎంపిపి జుటూరు హేమలత, మార య్యలను నాయకులు గజమాలతో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రంగస్వామి, సొసైటీ చైర్మన్ మల్లికార్జున, నియోజకవర్గ యువజన అధ్యక్షులు విక్రాంత్ రెడ్డి, సర్పంచ్ వెంకటలక్ష్మి, ఎంపిటిసి వెంకటేష్, నాయకులు రాజన్న, నాగరాజు, మోహన్, దేవేంద్ర, బాలకృష్ణ, అన్ని శాఖల అధికారులు తదితరులున్నారు.

## ఎల్లమ్మ అమ్మవారి హుండీ లెక్కింపు

**కర్నూలు రూరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త** వెంకాయపల్లె ఎల్లమ్మ అమ్మవారి హుండీ లెక్కింపు గురువారం దేవస్థాన చైర్మన్ బేతం కృష్ణుడు, ఈఓ దినేష్ కుమార్, ఆలయ పర్యవేక్షణ అధికారి గుర్రెడ్డిల ఆధ్వర్యంలో లెక్కించారు. హుండీని లెక్కించగా రూ.16,30,050లు వచ్చినట్లు ఈఓ దినేష్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిజిబి గార్గేయపురం శాఖ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాసులు, తాలుక పోలీస్ సిబ్బంది, ఆలయ పూజారులు ఎల్లరాజు, చిన్నయ్య, నారాయణ, గోవర్ధన్, దేవాదాయ శాఖ సిబ్బంది సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రమఠం మాజి సర్పంచి నరసింహుడు మృతి

**- నివాళ్లులర్పించిన శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి, మాజిఎమ్మెల్యే లబ్దివెంకటస్వామి**



**కొత్తపల్లి, అగష్టు31, ప్రభాతవార్త ;** ఎర్రమఠం మాజి సర్పంచి నరసింహుడు(58) గురువారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి, నందికొట్కూర్ నియోజక వర్గ మాజి ఎమ్మెల్యే లబ్ధి వెంకటస్వామి గురువారం ఎర్రమఠం చేరుకొని కుటుంబాన్ని పరామర్శించి పూలమాలతో నివాళ్లుఅర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో నందికొట్కూర్ నియోజక వర్గ వైకాపా నాయకులు చంద్రమౌళి, సొసైటి చైర్మన్ గౌరు జనార్ధన్ రెడ్డి, ఎర్రమఠం సర్పంచి బాలఎల్లయ్య, చంద్రారెడ్డి మండల వైకాపా నాయకులు తదితరులు పాల్గొని నివాళ్లుఅర్పించారు.

# భూ పంపిణీకి.. అడ్డంకులు..!

**(తరువాయి)** వున్న ఎకరా, రెండెకరాల పొలాలను సిమెంటు పరిశ్రమలకు అప్పగించిన సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఉపాధిలేక దిక్కుతోచని స్థితిలో వలసలు పోయో పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో నిరుపయోగంగా, ఖాళీగా వున్న ప్రభుత్వ బంజరు భూములను పేద, మధ్యతరగతి ప్రజలకు పంపిణీ చేస్తే వారికి ఉపాధి లభించే అవకాశం వుంది. మరోవైపు భూ పంపిణీ కోసం ప్రస్థుతం వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటికే సాగు చేసుకుంటున్న సామాన్య, మధ్యతరగతి రైతులు సైతం వున్నారు.

అధిక శాతం సాగుకు అమోదయోగ్యమైన భూములే:- కాగా ప్రస్థుతం భూ పంపిణీకి సిద్దం చేసిన బంజరు భూముల్లో అధిక శాతం సాగుకు అమోదయోగ్యమైనవేనని పలువురు పెర్కొంటున్నారు. మండలంలోని కోరుమానుపల్లె, అబ్దులాపురం, తోళ్లమడుగు, ఉమ్మాయిపల్లె, ఎర్రగుడి, హనుమంతుగుండం, ఇటిక్యాల తదితర అనేక గ్రామాల్లో పంపిణీకి సిద్దం చేసిన భూములు సాగు చేసుకోవడానికి పూర్తిగా అనుకూలమైనవేనని అయా గ్రామాల ప్రజలతో పాటు, అధికారులు పెర్కొంటున్నారు. ఎక్కడో ఒకచోట కాస్తా మైనింగ్ పొలం వున్నప్పటికీ, అది కూడా సాగులోకి వచ్చే అవకాశం వుందని పెర్కొంటున్నారు. భూపంపిణీ వల్ల జరిగే మంచిని చూడకుండా ఎక్కడో చిన్న లోపాన్ని సాకుగా చూపి, భూ పంపిణీనే ఆపాలని చెప్పడం ఎంతమాత్రం తగదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూ పంపిణీ జరిగితే మండలంలో సుమారు 10వేల కుటుంబాలకు లబ్ది చేకూరి, ఉపాధి లభించే అవకాశం వుందని పలువురు పెర్కొంటున్నారు. ఏ ప్రభుత్వమైనా ఒక పథకం తీసుకవచ్చినప్పుడు ప్రజలకు జరిగే మంచితో పాటు, అందులో కొన్ని లోపాలు వుండటం సహజమని, అంతమాత్రన ప్రజలకు మంచి చేసే పథకాన్నే తప్పు అనడం సరైన చర్య కాదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. లోపం వున్నప్పటికీ ప్రజలకు లబ్ది చేకూరుతున్న సమయంలో మాజీ ప్రజా ప్రతినిధిగా, ప్రజల్లో వుండే మనిషిగా సహకరించాల్సింది పోయి, ఇలా అడ్డుకోవడం ఏమిటంటూ మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**కార్పోరేట్ సంస్థలకు కట్టబెడితే ఎవ్వరూ ప్రశ్నించరు :** పరిశ్రమల పేరుతో కార్పొరేట్ కంపనీలకు వేల ఎకరాలకు అప్పనంగా కట్టబెడితే ప్రశించే వారే వుండరని, సామాన్య ప్రజలకు పంపిణీ చేస్తే అడ్డుకోవడం తీవ్ర బాధాకరమని పలువురు దరఖాస్తుదారులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే కొలిమిగుండ్ల మండలంలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను, కొండలను పరిశ్రమలకు అప్పగించారు. వున్న కాస్త పొలాలైనా పేద ప్రజలకు చేరితే మేలు జరుగుతుందన్న విషయాన్ని రాజకీయ నాయకులు గమనించాలని పలువురు కోరుతున్నారు. వారి వ్యక్తిగత స్వార్థలాను పక్కనబెట్టి ప్రజలకు మేలు జరిగినప్పుడు స్వాగతించాల్సిన అవసరం ఎంతైనా వుందని పలువురు పెర్కొంటున్నారు.

## విద్యుత్ కోతలపై రోడ్డెక్కిన రైతులు..!

**(తరువాయి)** చెప్పిన అధికారులు కనీసం నాలుగు గంటలు కూడా ఇవ్వడం లేదని రైతులు ఆవేధన వ్యక్తం చేశారు. ఇచ్చే అరకొర కరెంట్ ఇష్టం వచ్చినట్లు ఇవ్వడంతో కరెంట్ ఎపుడు వస్తుందో ? ఎపుడు పోతుందో ?తెలియడం లేదని వాపోయారు. ఇపుడే విద్యుత్ కోతలు విధిస్తే ఎండలు ముదిరితే పరిస్థితి ఎలా ఉంటుందోనని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ సందర్బంగా ఈఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ పవర్ జనరేషన్ తగ్గిపోవడంతో విద్యుత్ సమస్య తలెత్తిందని, రెండు రోజుల్లో విద్యుత్ సరఫరా మెరుగు పడుతుందని ఆందోళన విరమించాలని రైతులను కోరారు. అయిన రైతులు వినకుండా ధర్నా కొనసాగించారు. అంతలోనే నందికొట్కూరు రూరల్ సిఐ విజయ భాష్కర్ ధర్నా విరమించాలని రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేయడంతో వారు అంగీకరించ లేదు. దీంతో రైతులకు సిఐకి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. రైతులపై సిఐ నోరు పారేసుకోవడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనను ఉద ృతం చేశారు. అదే సమయంలో శాప్ చైర్మెన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి కాన్వాయి ట్రాఫిక్‌లో ఇరుక్కుని పోయింది. దీంతో సిద్దార్థ రెడ్డి చేసేది ఏమిలేక కారు దిగి రైతుల వద్దకు చేరుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారిస్తామని రైతులకు హామీ ఇవ్వడంతో వారు శాంతిచారు. దీంతో వాహనాల రాకపోకలు యథావిధిగా కొనసాయి .

## కుక్కల స్వైర విహారంపై కౌన్సిల్‌లో రచ్చ..రచ్చ..!

**- నిధులు ఏమైనట్టు.. దయాసాగర్ టిడిపి ఫ్లోర్ లీడర్**

**(తరువాయి)** వైస్ ఛైర్మన్ నజీర్ అహ్మద్ చెప్పిన సమాదానాలకు టిడిపి ఫ్లోర్ లీడర్ దయాసాగర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం వాల్మీకుల కమ్యూనిటీ హాలుకు స్థలం కేటాయించి రూ.50 లక్షలు ఎంపీ నిధులు సమకూర్చుతే వాటి గతి ఏమైందని, అలాగే వంద సంవత్సరాల చరిత్ర కలిగిన జామీయ మసీదు అభివృద్దికి రూ.15లక్షలు నిధుల సమీకరణ చేసి చెక్కులు అందచేస్తే ఆ నిధులు ఏమయ్యాయని నిలదీశాలరు. మా ప్రభుత్వ హయంలో ఎనిమిది వైసిపి వార్డులో అభివృద్ది చేశామని గుర్తు చేశారు. ఇక కుక్కల స్టెరిలైజేషన్ ప్రక్రియ వల్ల కొత్త జనరేషన్ రాక పోవచ్చు కాని ప్రస్తుతం ఉన్న వాటిని నియ ంత్రించేందకు చర్యలు తీసుకొని ఇతర ప్రాంతాలకు తరలించాలని సూచించారు. పట్టణ ప్రజలు ఇబ్బందులు, వార్డులలో నెలకొన్న సమస్యలపై ప్రతి నెలా మున్సిపల్ కార్యాలయం నందు నిర్వహించే కౌన్సిల్ సమావేశంలో చర్చించడం జరుగుతుంది. అయితే గురువారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశానికి కొంత మంది కౌన్సిలర్లు దుమ్మా కొట్టారు. దీంతో కౌన్సిల్ సమావేశం ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. ఈ సమయంలో ఇరు పక్షాల మధ్య మాటల యుద్ధం నెలకొంది. ఈ సమావేశ ంలో కమీషనర్ గంగిరెడ్డి, నీరజ, ఆర్వో బేబి, ఆర్ఐ నరసన్న, టిపిఓ గోపాల కృష్ణ, ఏఈలు శరత్, మధుసూదన్‌లు పాల్గొన్నారు.

## సమస్యలు ఎన్నో....ఎన్నెనో...
## అయినా సాదసీదాగా మున్సిపల్ సమావేశం



**నంద్యాల విద్య, ఆగష్టు 31, ప్రభాతవార్త:** జిల్లాకేంద్రమైన నంద్యాల మున్సిపాలిటిలో సమ స్యలు కోకోళ్ళలుగా ఉన్నాయి. అయినప్పటికి సాదాసీదగా గురు వారం కౌన్సిల్ సమావేశం జరిగింది. మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా అధ్యక్షతన అసిస్టెం టు కమిషనరు వెంకటదాసు సభా కార్యక్రమాలను నిర్వహిం చారు. అజెండాలోని 23 అంశాలను చదివి వినిపించి అన్నింటికి అమోదం తెలిపారు. పట్టణంలోని షాపింగ్ కాంప్లెక్స్ వేలం పాటల్లో గర్ల్స్ హైస్కూల్ పక్కనున్న 10వ నం.షాపు పై అంతస్తు అయినందున బాడుగు రూ.7500 నుంచి రూ.5000లకు తగ్గించి ఇవ్వడం విశేషం. పట్టణంలోని పలు సిసి రోడ్లకు, డ్రైనేజీ కాల్వలకు కోట్లాది రూపాయలు మంజూరు చేస్తు సభా అమోదం తెలిపింది. పట్టణంలోని పురపాలక సంఘ పరిధిలో 30 ప్రాధమిక, 4 ప్రాధమికోన్నత, 4 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 37 మంది పార్ట్‌టైం కంటింజెంట్ స్వీపర్లు పనిచేస్తున్నారు. వీరికి నెలకు రూ.1.48 లక్షలు గతంలో చెల్లించేవారు. పెరిగిన వేతనాల ప్రకారం వీరికి నెలకు రూ.4 వేలు ఇవాల్సి ఉంటుంది. ఇందుకు గాను మున్సిపాలిటి నిధుల నుంచి రూ.17.76 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వం మున్సిపాలిటిల పనిచేస్తున్న స్యూల్స్‌ను సిబ్బందిని జిల్లా విద్యాశాఖకు అప్పగిస్తు గత ఏడాది జూన్‌లో జిఓనం.84ను విడుదల చేసింది. ఈమేరకు విద్యాశాఖకు చెల్లించాల్సిన ఆ నిధులను మున్సిపల్ శాఖ చెల్ల ించడం విశేషం. టిడిపి కౌన్సిలర్ జైనాబి, శ్రీదేవి, ఇండిపెండెంట్ కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్‌లాల్ ప్రజా సమస్యలపై గళం ఎత్తారు. జైనాబి మాట్లాడుతూ చైతన య్కూల్ ప్రాంతంలో చెత్త దుర్వాసన కొడుతుందని విద్యార్థులు రోగాలపాలవుతున్నారని పెర్కొన్నారు. 21వ వార్డు కౌన్సిలర్ శ్రీదేవి మాట్లాడుతూ మా ప్రాంతంలో చెత్త చేదారం తొలగించేందుకు ప్రొక్కులైన్ కావాలని అడిగారు. పట్టణంలో పలు ప్రాంతాల్లో 42 వార్డులో ప్యాచ్‌వర్కులు పూర్తిచేశామని అధికారులు తెలిపారు. 19వ వార్డులో వాటర్‌ట్యాంకు నిచ్చెన పోయిందని మూడు నెలలుగా కోరుతున్న పట్టించుకోవడం లేదని కౌన్సిలర్ అవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో 42 వార్డుల కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.

## ఆర్థికంగా చేయూత

**నంద్యాల, ఆగష్టు 31, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో టెక్కె మార్కెట్‌యార్డు నందు పిడిఎస్ రైస్‌తో తయారు చేసిన వివిధ రకాల వంటకాల పోటీలను నిర్వహించారు. ఈపోటీలను గురువారం జాయింట్ కలెక్టరు రాహుల్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, డిఆర్వో పుల్లయ్య, డిఆర్‌డిఏ పిడి శ్రీదర్‌రెడ్డి, డిఎస్ఓలు పాల్గొని ప్రారంభించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ పోర్టిఫైడ్ రైస్‌తో తయారు చేసిన ఆహారపదార్థాల్లో ఐరన్, జింక్, పోలిక్యాసిడ్, బి-12, ఎ మిటమిన్ సూక్ష్మపోషకాలు అందుతాయని తెలిపారు. ఇలాంటి రైస్‌ను వివిధ ఆహారపదార్థాలుగా వినియోగించుకొని వ్యక్తులు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈపోర్టిఫైడ్ రైస్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలు నిర్వహించేందుక ఈకార్యక్రమాన్ని చేపట్టారు. మహిళలు ఎంతో ఉత్సాహంగా వివిధ రకాల రుచికరమైన వంటలను తయారుచేయడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## ఐక్యమత్యంతోనే హక్కుల సాధన సాధ్యం

**ఆదోని,ఆగస్టు 31,ప్రభాతవార్త :** ముస్లిం సమాజంలోని ఫిర్కాలకు అతీతంగా అందరు ఐకమత్యంతో కలిసి ముందుకు రావాలని అప్పుడే మనకు రావాల్సిన హక్కులను సాధించుకోవడమే కాకుండ మన యొక్క భాద్యతలను కూడా పూర్తిస్థాయిలో నెరవేర్చేందుకు అవకాశం ఉంటుందని కర్నూలులో వెలసిన లతీఫ్ లౌబలి దర్గా ఉప పీఠాధిపతి సయ్యద్ షా షఫీ పాషా ఖాద్రీ అల్ హైదరి పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఎంఎస్‌బి తాజ్ ఫంక్షన్ హాల్‌లో ఆదోని ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో ఈ నెల కర్నూలులో నిర్వహించనున్న చలో కర్నూలు కార్యక్రమానికి అలాగే ముస్లిం లా బోర్డు సమావేశానికి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సయ్యిద్ షా షఫీ పాషా ఖాద్రీ అల్ హైదరి మాట్లాడుతూ ముస్లిం సమాజంలో అనేక ఫిర్కాలు ఉన్నాయని అందులోని సున్ని జమాత్,హైలే హదిస్,తబ్లిక్ జమాత్,ఇస్లామిక్ జమాత్లు ఉన్నాయని వీటన్నింటికీ అతీతంగా ముస్లిం సమాజం యొక్క సమస్యల పరిష్కారం హక్కుల సాధన కోసం అందరు కలిసికట్టుగా రావాలన్నారు. ఈ నెల 3న ఆల్ ఇండియా ముస్లిం లా బోర్డు ఆధ్వర్యంలో ఆల్ ఇండియా ముస్లింలా బోర్డు అధ్యక్షులు మౌలానా ఖలీద్ సైఫుల్లా జానీ హైదరి ఆధ్వర్యంలో కర్నూలులోని మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్‌లో జరిగే సదస్సుకు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ సమావేశంఒల హాలే హైదిస్ జమాత్ ప్రతినిధి ఆఫీజ్,మంజూర్ సాబ్,నోబుల్ సర్వీస్ సొసైటీ కర్నూలు ఉపాధ్యక్షులు మౌలానా మహమ్మద్ సాదిక్,రోజా దర్గా పీఠాధిపతి సయ్యద్ దాదా పాషా,కర్నూలు ప్రభుత్వ ఖాజీ ముఫ్తీ షా వలి అల్లా,జిల్లా వక్ఫ్‌బోర్డు అధ్యక్షులు నియాజ్ అహ్మద్,ఆదోని ప్రభుత్వ ఖాజీ అల్తాఫ్ హుస్సేన్,ఆదోని ఖతీబ్ సాబ్ జునైద్ హాష్మి,ముఫ్తీ ఆసిఫుద్దీన్,ప్రముఖ నాయకులు జమీల్ షఫీ అహ్మద్,రాష్ట్ర ప్రభుత్వ డైరెక్టర్లు హందు,ఆర్టీసి రహిమాన్,పెద్దమసీదు కమిటీ చైర్మన్ సాదిరవూఫ్,మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మహబూబ్ భాషా,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం వ్యాపార దుఖాణాల్లో.. అగ్ని ప్రమాదం..!

**(తరువాయి)** ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని ప్రకటించారు. జరిగిన సంఘటనపై పూర్తి నివేదికను ప్రభుత్వంకు అందజేసి సహాయం అందేలా చేయడం జరుగుతుందని తెలిపారు.అదే విధంగా శ్రీశైలందేవస్థానం ఈఓ ఎస్.లవన్న సంఘటనకు గల కారణాలపై 5 మంది బృందంతో కూడిన స్థానిక దేవస్థానం అధికారులను కమీటిగా నియమించి వివరాలను ఆరా తీయమని ఆదేశించారు.ఈక్రమంలోనే కమిటి బాదితులతో ఒక్కొరితో వారికి జరిగిన నష్టంపై వివరాలను సేకరించడం జరిగింది.కమిటి నివేదిక ఈఓ లవన్నకు అందించిన తదుపరి ఈ విషయంపై దేవదాయశాఖ కమీషనర్‌కు సంఘటనకు గల వివారాలను,నష్టంపై నివేదిక అందించడం జరుగుతుంది.అదే విధంగా స్థానిక మండల తహశీల్దార్ రాజేంద్రసింగ్ సంఘటన స్థలిని పరిశీలించి తదుపరి జరిగిన ఘటనపై స్థానిక సిఐ,ఎస్.ఐలను సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని పేర్కన్నారు.పూర్తి నివేదిక దేవదాయశాఖ ఉన్నాతాదికారులు పరిశీలించిన అనంతరం తదుపరి నిర్ణయం వెల్లడించడం జరుగుతుంది.

## దేశంలో స్మగ్లరులకు అవార్డులు..
## జై భీమ్ సినిమాకు ఆదరణ కరువు...!

**ఆత్మకూరు ఆగష్టు31,ప్రభాతవార్త:** ప్రేక్షకులకు జరిగిన వాస్తావాలను కళ్లకు కట్టిన్నట్లు చూపిస్తూ నట జీవితంలో ఎన్నో ఆటు తూట్లు ఎదుర్కొంటున్న పేదరిక జీవితంపై భారత రాజ్యాంగంలో అన్ని హొక్కులు కల్పించిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశాయాల కోసం ప్రేక్షకుల ముందు గత రెండు సంవత్సరాల క్రితం సూర్య హిరోగా నటించిన జై భీమ్ సినిమా ప్రేక్షకులను ఎంతగానో అకటుకుందని మాలమహానాడు సీనియర్ నాయకులు మల్లే ఏలిసా, జైమీమ్ జై భారత్ నాయకులు పేరుమల చెన్నకేశవులు, మాలమహానాడు తాలుక కమిటి నాయకులు ప్రాతకోట రమేష్ బాస్కర్, బీమార్జునలు పేర్కొన్నారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాలమహానాడు నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వంలో స్మగ్లరులుగా నటించిన సినిమాలకు ఆవార్డులు ఇవ్వడం సిగ్గు చేటని తెలిపారు. దేశంలో తమిళనాడు రాష్ట్రంలో గిరిజన కుటుంబంలో జరిగిన ఒక యదార్థ సంఘటనపై జై భీమ్ సినిమా ప్రేక్షకుల ముంగిట ఎంతగానో ఆదర అభిమానాలు చూపించాయని తెలిపారు. న్యాయవ్యవస్థ వృత్తిలో ఉండి హిరోగా సూర్య నటించిన నటనకు న్యాయ స్థానానికి కళ్ళు లేవనే నిజాని బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలకు చూపించిందని గుర్తు చేశారు. ఈ దేశంలో స్మగ్లరులు రౌడిలు రాజ్యాదికరణ పాలన చేసే వారికే పెత్తందారులుగా చలమాణి అవుతున్నారని తెలిపారు. జై భీమ్ సినిమాకు ఆవార్డు ఇవ్వకపోతే దేశ వ్యాప్తంగా మాలమహానాడు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఆందోళన చేపట్టేందుకు సిద్ధమవుతామని పిలుపు నిచ్చారు.

## అరవ రోజు కొనసాగుతున్న
## మహిళా ఎస్ఐ అభ్యర్థుల ఈవెంట్స్

**కర్నూలు న్యూసిటి, ఆగష్టు 31, ప్రభాతవార్త:** పోలీస్ ప్రక్రియలో భాగంగా రాయలసీమ జోన్‌కు సంబంధించి ఎస్ఐ ఉద్యోగాల ప్రాధమిక రాత పరీక్షలో అర్హత సాధించిన మహిళా అభ్యర్థులకు కర్నూలు ఏపీఎస్పీ-2 బెటాలియన్‌లో అరవరోజు దేహదారుడ్య పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. పరీక్షలను కర్నూలు రేంజ్ డిఐజి ఎస్.సెంథిల్‌కుమార్ జిల్లా ఎస్పీ జి కృష్ణకాంత్,సెబ్ అడిషనల్ ఎస్పీ శ్రీ కృష్ణకాంత్ పటేల్ దగ్గరుండి పర్యవేక్షించారు. గురువారం 700 మంది మహిళా అభ్యర్థులకు గాను 459 మంది హాజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్‌వేరిఫికేషన్ తరువాత బయోమె ట్రిక్, ఎత్తు, బరువు, వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు. ఈవెంట్స్‌కు వచ్చే అభ్యర్థులు ఒరిజినల్ మార్కులిస్టుతో పాటు 3 సెట్‌ల జిరాక్స్ కాపీలు (గెజిటెడ్ సంతకంతో) ఖచ్చితంగా తీసుకురావాల్సి ఉంటుందన్నారు.

## అధునిక వైద్యసేవలు నంద్యాల్లో అందుబాటు

**-ఎముకలు, కీళ్ళవ్యాధికి మెరుగైన చికిత్స**

**నంద్యాల, ఆగష్టు 31, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ఏర్పడిన తరువాత పట్టణంలోని ప్రజలకు మెరుగైన వైద్యచికిత్సలు అందించేందుకు డాక్టర్ల బృందం సిద్దంగా ఉందని ఐఎంఏ రాష్ట్రశాఖ అధ్యక్షులు డా.రవికృష్ణ పేర్కొన్నారు. గురువారం నంద్యాల పట్టణం సంజీవనగర్‌లో ఎముకల కీళ్ళ వ్యాధుల నిపుణులు డా.రాఘవేంద్రర్‌రెడ్డి, డా.దివ్యతేజ దంపతులు ఏర్పాటుచేసిన కార్తీకేయ నూతన అసుపత్రిని ప్రారంభించారు. ఈనాడు కాల్షియం లోపంతో ఎముకలు, కీళ్ల త్వరగా పాడయిపోతున్నాయని నేటి ఆహార పదార్థాల్లో మార్పులు ఎంతో అవసరమని ఎముకలు, కీళ్ళ చికిత్సలో అధునిక వైద్యం ఈరోజుల్లో ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. నంద్యాల ప్రాంత ప్రజలకు మెరుగైన అదునిక వైద్యసేవలు అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ఆసుపత్రిలో ఓపి విభాగం, అపరేషన్ థియోటర్, ప్రసూతి గది, స్కానింగ్ గది, పురిటిబిడ్డల చికిత్స గది, లేబోరేటరీ వంటి విభాగాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నంద్యాల ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డా.జప్రుల్లా, డా.సహాదేవుడు, మదుసూధన్‌రెడ్డి, భార్గవర్ధన్‌రెడ్డి, డా.అళ్ళ ప్రశాంతి, డా.ఫనిల్, డా.వసుధ, డా.నర్మదా, డా.మాధవి, డా.లలితాతో పాటు మాజీ జడ్పీటిసి ప్రహ్లదరెడ్డి, మాజీ కౌన్సిలర్ విజయసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాల్యదశలోనే సోదరభావాన్ని పెంపొందించుకోవాలి

**నంద్యాల, ఆగష్టు 31, ప్రభాతవార్త:** విద్యార్థి దశలోనే విద్యార్థులు సోదరభావాన్ని పెంపొందించు కోవాలని గురురాజ ఇంగ్లీష్‌మీడియం పాఠశాల డైరెక్టరు షెక్షావలిరెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని ఎన్‌జిఓ కాలనీలో ఉన్న గురురాజ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీంతో విద్యార్థిని విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టించి నుదుటిన తిలకం దిద్ది వేడుకలు నిర్వహించారు. మన సంస్కృతి సాంప్రదాయాలు బాల్యదశ నుంచే విద్యార్థులు అలవర్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సుబ్బరావు, తిరుపతిరెడ్డిలు పాల్గొన్నారు.

## రైల్వేస్టేషన్ షాపుల్లో దొంగతనం

**నంద్యాల క్రైం, ఆగష్టు 31, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయ పరిధిలోని సబ్‌డివిజన్ పోలీస్ కార్యాలయ పరిధిలో పలు చోట్ల దొంగతనాలు జరుగుతున్నాయి. తాజాగ బుధవారం రాత్రి రైల్వేస్టేషన్ పరిధిలోని షాపుల్లో షట్టర్లు పగలగొట్టి అందులో వున్న సొమ్మును, నగదును దోచుకెల్లారు. అనునిత్యం రైల్వేస్టేషన్ పరిధిలో జనసంచారం ఉండే ప్రాంతంలో దొంగలు దోపిడి చేయడం జరిగింది. వరుసుగా ఒకే లైన్‌లో ఉన్న షాపులను దోపిడికి పాల్పడడం జరిగింది.

## అనురాగం,అనుబంధాలకు ప్రతీక రక్షాబంధన్

**చాగలమర్రి,ఆగస్టు31,ప్రభాతవార్త:** అనురాగం,మానవీయ సంబంధాలకు పటిష్ఠం చేస్తూ ప్రేమ,అనురాగాలను పెంచడమే రక్షాబంధన్.రక్షాబంధన్‌ను పురస్కరించుకుని గురువారం భారతి విద్యామందిరం స్కూల్‌లో విద్యార్థులకు విద్యార్థినిలు అనురాగంతో రాఖీలు కట్టారు.అలాగే చాగలమర్రి పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రమణయ్యకి,సిబ్బందికి పాఠశాల విద్యార్థులు,పలువురు మహిళలు ఆప్యాయతను పంచుకుని రాఖీలు కట్టారు.అనురాగం,ఆప్యాయత,అనుబంధాలను పెంచేదే రాఖీ పండుగ అని ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజల మధ్య ప్రేమానురాగాలు బలపడతాయని తెలిపారు.సోదర సోదరీమణుల అనుబంధానికి గుర్తుగా మాత్రమే కాకుండా ఆత్మీయులు,కుల,మతాల మధ్య ఐక్యతకు చిహ్నంగా రాఖీ పండుగను జరుకుంటారన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు చెంచు సుబ్బారావు,గుప్తా,మేడ ప్రభాకర్,హెచ్ఎం ప్రసాద్,కాంతారావు,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, విద్యార్థులు,విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పట్టణ గణేష్ ఉత్సవ కమిటీ సమావేశం

బనగానపల్లెరూరల్,ఆగస్టు31,ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణ గణేష్ ఉత్సవ సమితి తొలి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సెప్టెంబర్ 18వ తేది వినాయక విగ్రహ ప్రతిష్ఠ అలాగే నిమజ్జనం 22వ తేది చేసే విధంగా తీర్మానించడం జరిగింది.అదే విధంగా నిమజ్జనం ఎక్కడ చేసేది తరువాత సమావేశంలో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కమిటీ తీర్మానం గురించి తెలియజేసి సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ మేరకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తన సహాయ సహకారాలు గణేష్ ఉత్సవ కమిటీకి ఎల్లవేళలా అందిస్తానని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్ మాధవరెడ్డి,వెంకటసుబ్బయ్య,నాగముని, టి.ఆర్.జగన్నాథరెడ్డి,సురేష్,కృష్ణారెడ్డి,యాదగిరి,పుల్లన్న,కార్తీక్,సంజీవాచారి,శంకరయ్య,శ్రీనివాస్,జగదీశ్వరరెడ్డి,మద్దిలేటి,అరవింద్ తదితర ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామానికి తాగునీరు... ప్రతి ఎకరాకు సాగునీరు
## సాధనే ధ్యేయంగా బస్సు యాత్ర

**నంద్యాల టెక్కె, ఆగష్టు 31, ప్రభాతవార్త:** దేశంలోని ప్రతి గ్రామానికి తాగునీరు... ప్రతి ఎకరాకు సాగునీరు సాధనే ధ్యేయంగా సీపీఐ ఆధ్వర్యంలో బస్సుయాత్ర చేపట్టినట్లు సీపీఐ నాయకులు తెలిపారు. నంద్యాల పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు కె.ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్, ఇతర నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఆధ్వర్యంలో బస్సు యాత్ర చేపట్టడం జరిగిందని ఇందులో భాగంగా దేశాన్ని రక్షించండి... రాష్ట్రాన్ని కాపాడండి అన్న నినాదంతో ప్రతి గ్రామానికి తాగునీరు.. సెప్టెంబరు 1వ తేది శుక్రవారం బస్సుయాత్ర నంద్యాలకు రానుందని ఉదయం 10గంటలకు నూనెపల్లె నుండి ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీగా బయల్దేరి పద్మావతినగర్ సర్కిల్ మీదుగా మున్సిపల్ టౌన్‌హాలుకు చేరుకుంటుందన్నారు. ఈ సదస్సుకు రాష్ట్ర నాయకులు, ప్రతిపక్ష పార్టీల నాయకులు సీపీఐ పార్టీ తరుపున కె.రామకృష్ణ, టీడీపీ నుండి ఎన్ఎండీ.ఫరూక్, కాంగ్రెస్ నుండి తులసిరెడ్డి, సీపీఎం మాజీ ఎమ్మెల్యే గఫూర్, ఆర్‌ఎస్ఎస్ఎస్ అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డితో పాటు పలు పార్టీల ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు హాజరవుతారని తెలిపారు. నంద్యాలలో 13వేల మందికి గృహాలు ఇస్తామని హామీ ఇచ్చి కేవలం 3వేల మందికి మాత్రమే పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో, జిల్లాలో ఈఏడాది తక్కువ వర్షపాతం నమోదైందని ఇప్పటికైనా జిల్లా కరువు జిల్లా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈసమస్యలతో పాటు అనేక సమస్యలపై సదస్సులో ప్రస్తావించడం జరుగుతుందని భారీ ఎత్తున రైతులు, ప్రజలు పాల్గొని ఈ సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు సోమన్న, శ్రీనివాసులు, నాగరాముడు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో దెబ్బతిన్న
## దుఖాణాదారులను ఆదుకోవాలి

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగష్టు31,ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలోని లలితాంబిక వాణిజ్య సముదాయం వ్యాపార దుఖాణంలో బుదువారం అర్ధరాత్రి జరిగిని అగ్నిప్రమాదంలో దెబ్బతిన్న దుఖాణాదారులను తక్షణమే దేవదాయశాఖ అదుకోవాలని చెంచు కమ్యూన్యుటి డవలప్‌మెంటు రాష్ట్ర అధ్యక్షులు బోజా జ అంకరావు,చెంచులక్ష్మి సోసైటి వ్యవస్థాపకులు,కర్నూలు జిల్లా మాజి విజిలెన్స్ మానటరింగ్ కమీటి సభ్యులు బలమూరు పరమేశ్వర్ లు సంయుక్తంగా తెలిపారు.కాగా నాయకులు మాట్లడుతూ అగ్ని ప్రమాద దుఖాణాదారుల బాదితుల్లో చెంచుల దుఖాణాలు కూడా ఉన్నాయని పేర్కన్నారు.ప్రమాదానికి గురియైన 14 దుఖాణాల బాదితులకు నష్టపరిహారం చెల్లించి బాదిత కుటుంబాలను అదుకోవాలని చెప్పారు.అదే విధంగా దేవస్థానంలో దుఖాణాలన్నింటికి ఇన్స్‌రేన్స్ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇటువంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా దేవస్థానం అదికారులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**పెద్దకడుబూరు రూరల్,ఆగష్టు 31,ప్రభాతవార్త :** సరైన అనుమతులు లేని రెయిన్‌బో,వివేకానంద పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్ ఫెడరేషన్(ఆర్‌పిఎస్‌ఎఫ్) రాష్ట్ర కార్యదర్శి షాహిద్ అఫ్రిది డిమాండ్ చేశారు. గురువారం ఎంఈఓ కార్యాలయం ఎంఈఓ-2 రామ్మూర్తికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న రెయిన్‌బో,వివేకానంద ప్రైవేటు పాఠశాలలకి సరైన అనుమతులు లేవని అలాగే పరిమితికి మించి విద్యార్థులను బస్సులో,వాన్‌లో తీసుకెళ్తున్నారన్నారు. అలాంటి పాఠశాలలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పందించిన ఎంఈఓ అలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు చిన్న,నాయకులు శేఖర్,కాశీం తదితరులున్నారు.

## పీఎం కిసాన్ సమృద్ధి కేంద్రాల పరిశీలన

**గడివేముల, ఆగష్టు31, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన గడివేములలోని వెంకటేశ్వర ట్రేడర్స్, మహబూబ్ ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ మంచాలకట్ట, దివ్యలక్ష్మి ఏజెన్సీస్ గని కేంద్రాలను ప్రధాన మంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలుగా నమోయి చేయబడ్డాయి. రైతు సోదరులు వీటిని గమనించాలన్నారు. ఈపై మూడు ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాల్లో సౌకర్యాలు ఉన్నాయో లేదో గమనించి యాప్‌లో నమోదు చేసి జీవోఐ వారికి రిపోర్టు చేస్తామన్నారు. రైతులకు మట్టి,విత్తనము, ఎరువులు, పురుగుమందులు సేకరణ, పరిశీలన, అవగాహన కల్పించడానికి హెల్ప్ డెస్క్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సౌకర్యాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

## అభివృద్ధిని విస్మరించిన వైసిపి ప్రభుత్వం

**దేవనకొండ,ఆగష్టు 31,ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందని ఆలూరు టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 200రోజులు పూర్తయిన సందర్బంగా దేవనకొండ టర్నింగ్ నుండి ఎన్‌టిఆర్ విగ్రహం వరకు సంఘీభావ పాదయాత్ర సుజాతమ్మతో పాటు టిడిపి నాయకులు చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం పాదయాత్రకు రోజురోజుకి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. రానున్న 2024ఎన్నికల్లో టిడిపి విజయం దంక మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రోడ్లు అద్వాన్నస్థితిలో ఉన్నప్పటికీ ఎక్కడ కూడా రోడ్డు వేయలేదని అలాగు తాగునీటి సమస్యతో ప్రజలు అల్లాడుతున్నా పాలకులు పట్టించుకోని పాపాన పోలేదన్నారు. ఇసుక మాఫియా,మద్యం సరఫరా యథేచ్చగా కొనసాగుతుందని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వం కాలం చెల్లిన బస్సులు నడుపుతూ ప్రయాణికులతో చెలగాటం ఆడుతుందని కోట్ల సుజాతమ్మ సెల్ఫీ చాలెంజ్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్,మండల నాయకులు ఉచ్చీరప్ప,బడిగింజల రంగన్న,సర్పంచ్ భాస్కర్,ఎంపిటిసి తిమ్మప్ప,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వడ్డే పెద్దయ్య,రామారావు నాయుడు,ఆకుల వీరేష్,మల్లయ్య,వెంకటస్వామి గౌడ్,రాజశేఖర్‌గౌడ్,మల్లెపల్లె సుంకన్న,రాజాసాహెబ్,రాజగోపాల్‌గౌడ్,నాగేష్, లక్ష్మన్న,రామాంజనేయులు,సుధాకర్,రవి,వెంకటేష్ పాల్గొన్నారు.

## రాష్ట్రం రావణకాష్టంలా మండుతుంది

**నంద్యాల సిటి, ఆగష్టు 31, ప్రభాతవార్త:** వైకాపా పాలనలో రాష్ట్రం రావణకాష్టంలా మండుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల శ్రీరాములు తెలిపారు. గురువారం నంద్యాల పట్టణంలో నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 200 రోజులుపూర్తి కావడంతో వేడుకలు నిర్వహించారు. ఈసందర ్బంగ ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన ధర్మరాజు పరిపాలన అయితే ప్రస్తుతం వైకాపా పాలన రావనాసురుని పాలనగా మారిందన్నారు. గతంలో దివంగత వైయస్ఆర్ ఫీజు రీయింబర్స్‌మెంటు పథకాన్ని అమలుచేస్తే తెదేపా పరిపాలనలో చంద్రబాబు నాయుడు ఫీజు రీయింబర్స్ మెంటు పథకాన్ని కొనసాగించారన్నారు. అయితే ఇప్పటి ముఖ ్యమంత్రి పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న చంద్రన్న భీమా అన్నక్యాంటిన్ పథకాలను తొలగించి ప్రజలను ఇబ్బందులకు గురిచేశారన్నారు. అంతే కాక అసెంబ్లీలో జరిగే ప్రసారాలను ప్రత్యక్ష ప్రసారాలు లేకుండా చేసి మీడియా గొంతును కూడ నొక్కివేశారన్నారు.

## సోమన్న మృతికి నివాళులర్పించిన
## మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్,ఆగస్టు31,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కొండపేటకు చెందిన ఖాదీ సంస్థ రిటైర్డ్ ఉద్యోగి సోమన్న(92)వృద్దాప్యం దృష్ట్యా ఆకస్మికంగా మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి సాయంకాలం కొండపేటకు వెళ్లి సోమన్న భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## నారా లోకేష్ చేపట్టిన
## పాదయాత్రకు సంఘీభావం తెలిపిన నాయకులు

**కౌతాళం, ఆగష్టు31, ప్రభాతవార్త ;** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి కావడంతో గురువారం స్థానిక టీడీపీ నాయకులు, మంత్రాలయం టీడీపీ బీసీ సోదరులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా మంత్రాలయం టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య, ముత్తురెడ్డి, రామిరెడ్డి కౌతాళంలోని కృష్ణదూత మఠం నుంచి ఖాదర్లింగ దర్గా వరకు వెళ్లి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేటితో రోజుకు సగటున 13.5 కి.మీ. నారా లోకేష్ నడుస్తూ 77 నియోజకవర్గాల్లో 200 రోజులు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్‌నాయుడు, సతీష్‌నాయుడు, సీనియర్ నాయకులు నీలకంఠరెడ్డి, నరసింహమూర్తి, సిద్ధప్ప, రామలింగ, గొట్టయ్య, నర్సిరెడ్డి, మౌలా, మారెప్ప, చంద్రన్న, రంగస్వామి, భూసన్నగౌడ్, రామన్నగౌడ్, ఈరన్న, లక్కె గోవిందు, మూకన్న, రమేష్, రహమాన్, లింగేష్, మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు, బాలయ్య అభిమానులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయస్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగష్టు31,ప్రభాతవార్త :** లోక కలా ్యణంకోసం దేవస్థానం గురువారంనాడు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీదత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది.కాగా దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ఈ పూజా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజను జరిపించబడింది.ఆ తరువాత దత్తాత్రేయసా ్వమివారికి పంచామృతాభిషేకం,విశేష పూజలు నిర్వహించబడ్డాయి.లోకోద్దరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునీగా అవతరించారు.అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్దుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబందం ఉంది.ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం క్రింద దత్తాత్రేయలవారు తపస్సు చేశారని ప్రతీతి.అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు.వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.

## అవుకు జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మి విరాళం

**బనగానపల్లె,ఆగస్టు31,ప్రభాతవార్త:** బనగానపల్లె బార్ అసోసియేషన్ న్యాయవాదుల సౌకర్యార్థమై జెడ్పీటీసీ సభ్యురాలు,ఎమ్మెల్సీ కి.శే.లు.చల్లా భగీరథరెడ్డి సతీమణి చల్లా శ్రీలక్ష్మి సుమారు రూ.20వేలు విలువచేసే అల్మరా బీరువాను అందజేశారు.బార్ అసియేషన్ మాజీ అధ్యక్షులు జెడ్.వి.కృష్ణారెడ్డి విన్నపం మేరకు ఆమె వెంటనే స్పందించి గురువారం సదరు ఈ అల్మారాబీరువాను అందజేశారు.ఈ మేరకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.ఆర్.జగన్నాథరెడ్డి,కార్యదర్శి నరసింహారెడ్డి,వి.ఆర్.ప్రకాష్‌రెడ్డి, రాజకుళాయి .ఎం.రఘురామిరెడ్డి తదితరులు చల్లా శ్రీలక్ష్మితో వీడియో కాల్‌లో మాట్లాడి ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాలో పుష్కలంగా ఎరువులు

**నంద్యాల సిటి, ఆగష్టు 31, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువులు పుష్కలంగా అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా యూరియా 13,186 మెట్రిక్ టన్నులు, డిఏపీ 15,014 మెట్రిక్ టన్నులు, పోటాష్ 5,162 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 36,095 టన్నులు కలిపి మొత్తం 69,417 మెట్రిక్ టన్నుల ఎరువులు ఉన్నాయని తెలిపారు. ఇవి రైతు భరోసా కేంద్రాల్లో, సొసైటిల్లో, ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ఠ ధరలకే రైతులు కొనుగోలు చేసి రసీదు పొందాలన్నారు. ఏవరైనా డీలర్లు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## లోకేష్ యువగళం పాదయాత్ర
## 200రోజులు పూర్తికి సంఘీభావం

**ఆస్పరి,ఆగష్టు 31,ప్రభాతవార్త :** నారా లోకేష్ యువగళం పాదయాత్ర 200రోజులు పూర్తి చేసుకోవడంతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. గురువారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక గాంధీ పార్కులో ఆలూరు తెదేపా ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 200రోజులు పూర్తి చేసుకున్న సందర్బంగా ఆస్పరిలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా మాజీ ఎంపిపి భర్త క్రిష్ణయాదవ్,సీనియర్ నాయకులు తిమ్మన్న,రామచంద్రరెడ్డి,టిడిపి నాయకుడు సతీష్‌కుమార్‌లు మాట్లాడుతూ జనంలో ఒకడిగా సాగుతున్న నారా లోకేష్‌కు జయం కలగాలని కోరుకుంటున్నారన్నారు. లోకేష్ పాదయాత్రలో ప్రజలకు ఇస్తున్న హామీలు చూసి జగన్ ప్రభుత్వానికి దడ పుడుతుందన్నారు. రాబోయే 2024లో తెదేపా అధికారం చేపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెదేపా యూత్ కన్వీనర్ రాఘవేంద్ర,నాయకులు నారాయణ, నాగన్న,చిదానంద,తెలుగు యువత నాయకులు మహేష్,తలారి రామాంజనేయులు, అక్బర్ పాల్గొన్నారు.

## హిజాబ్ జోలికొస్తే ఖబడ్దార్...



**నంద్యాల విద్య, ఆగస్టు 31, ప్రభాతవార్త:** ముస్లిం మహిళల పరమ పవిత్రమైన హిజాబ్ వస్త్రధారణ జోలికొస్తే ఖబడ్దార్... హిజాబ్‌ను అవమానపరిస్తే వైకాపాకు రాజకీయ సమాధి తప్పదని తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్ హెచ్చరించారు. ఈసందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ ఈనెల 28వ తేదిన నగరిలో సీఎం జగన్మోహన్‌రెడ్డి పర్యటనలో ముస్లిం మహిళలను అవమానపరిచారని ఆరోపించారు. ముస్లిం మహిళలు బుర్కా హిజాబ్‌ను ధరించడాన్ని పరమ పవిత్రంగా భావిస్తారని అలాంటిది సీఎం పర్యటనలో హిజాబును తొలగించి సభకు రావాలని చెప్పడం దారుణమన్నారు. బహిరంగసభలో అధికసంఖ్యలో ప్రజలు కనపడాలనే ఉద్దేశ్యంతో పిలిపించి బుర్కాలు తొలగించాలని ఆంక్షలు పెట్టడాన్ని ముస్లిం సమాజం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈవిషయంపై వైకాపా నాయకులు సమాధానం చెప్పాలని ఇప్పటికే ఏపీలో ముస్లిం మైనార్టీలపై దాడులు అధికమయ్యాయని ఈ దారుణాలను అనేకసార్లు తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండించిందన్నారు. ఎక్కడా లేనివిధంగా ఏపీలో ముస్లిం మైనార్టీల సంక్షేమాన్ని గాలికొదిలేశారని, ముస్లిం మైనార్టీలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న ఈ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి ముఖ్యమంత్రి పీఠంపై నారా చంద్రబాబునాయుడును కూర్చోబెట్టాలని ముస్తాక్ అహ్మద్ పిలుపునిచ్చారు.

## భరోసా కేంద్రాలను తనిఖీలు



రైతు భరోసా కేంద్రంలో తనిఖీలు చేస్తున్న కలెక్టర్

**వెలుగోడు, ఆగష్టు 31, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెలుగోడులో జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ విస్తృతంగా పర్యటించి సామాజిక ఆరోగ్య కేంద్రం, రైతు భరోసా కేంద్రాలను తనిఖీలు చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతు నూతన వైద్యశాల భవనంలో పెండింగ్ ఉన్న పనులు వారం రోజుల్లో పూర్తి చేసి రోగులకు అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. అనంతరం సామాజిక వైద్యశాలను తనిఖీ చేశారు. డాక్టర్లు ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ వేస్తున్నారా, లక్ష్యం మేరకు ప్రసవాలు చేస్తున్నారా, రోగులకు యాంటీ బయోటిక్ ఇస్తున్నారా అని పలువిషయాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రోగులను జిల్లా ఆస్పత్రులకు పంపకుండా సిహెచ్‌సి సెంటర్‌లోనే అన్ని రకాల పరీక్షలు, ఈసిజీ, ఆల్ట్రాసౌండ్ తదితర పరీక్షలన్నిపంటిని తప్పని సరిగా చేయాలన్నారు. అలాగేప హోమియోపతి ఈనిట్‌ను తనిఖి చేశారు. రైతు భరోసా కేంద్రంలో రసాయనిక ఎరువుల స్టాక్ వివరాలు, ఈ క్రాప్ బుకింగ్ వవివరాలు అడిగి తెలుసుకున్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో సాగునీటి కాలువల కింద ఉన్న రైతులు ఆరుతడి పంటలు వేసుకునేలా రైతులను ప్రోస్తాహించాలని వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు. తహాసిల్దార్ నారాయణరెడ్డి, ఎం.పి.డి.ఓ. అమానుల్లా హాజరయ్యారు.

## ఓటమి భయంతోనే తెలుగుదేశం పార్టీ యాత్రలు - ఎమ్మెల్యే



**చాగలమర్రి, ఆగస్టు 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఓటమి భయంతోనే తండ్రి, కొడుకులు యాత్రలు చేపడుతున్నారని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక చాగలమర్రిలోని ఓ శుభకార్యానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓటమి భయం పట్టే ఒక పక్క తనయుడు యువగళం పేరుతో పాదయాత్ర, తండ్రి బస్సు యాత్రలు చేపట్టి పసలేని విమర్శలు చేస్తున్నరన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు తమ బలాన్ని నిరూపించుకునేందుకు ప్రజలకు మందు, డబ్బులు ఎరచూపి వాహనాల్లో తరలిస్తూ వాపును చూసి తెలుగుదేశం పార్టీ నాయకులు బలుపు అనుకుంటున్నరన్నారు. టీడీపీ నాయకులు కల్లబొల్లి మాటలు ఎన్ని చెప్పినా నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేశ్ అమలు పరచలేనంత హామీలు ప్రజలకు ఇస్తున్నారని ఆయన విమర్శించారు. భారతీయ జనతా పార్టీకి 2019 ఎన్నికల్లో వెనుపోటు పొడిచి అధికారాన్ని దక్కించుకోవడానికి మళ్లీ బీజేపీకి దగ్గరవ్వడానికి వివిధ ప్రయత్నాలు చేస్తున్న చంద్రబాబు నాయుడు తీరును ప్రజలు గమనిస్తున్నరన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందర టీడీపీ చెల్లాచెదురవ్వడం ఖాయమన్నారు. టీడీపీ చేతిలో ఒకసారి మోసపోయిన ప్రజలు మళ్లీ మోసపోవడానికి సిద్దంగా లేరన్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ ప్రజల ఇంటి వద్దకు వెళ్లి సమస్యలను తీరుస్తున్న తమకే మళ్లీ ప్రజల వద్దకు వెళ్లి ఓటు అడిగే హక్కు తమకే ఉందన్నారు. టీడీపీకి బుద్దిచెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. చాగలమర్రి మండలానికి మరో 155 కొత్త పెన్షన్లు మంజూరయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్, ఎంపిపి వీరభద్రుడు, సాగునీటి సంఘం అధ్యక్షులు శేష రమేష్, సర్పంచ్ గోవిందయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ శ్రీనివాసులు, నాయకులు గణేష్‌రెడ్డి, మెడికల్‌స్టోర్ నాగేంద్ర కుమార్, సూర్యనారాయణ, నరసింహుడు, బద్రి పుల్లయ్య, ఎంపిటిసి ఫయాజ్, మండల ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి, అక్బర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్లు నిల్.. ప్రభుత్వ ఆదాయానికి గండి..

- ప్రైమ్ 2.0తో ప్రజల ఆస్తులకు రక్షణ లేదు..
- పాత పద్దతే ముద్దు..కొత్త పద్దతి వద్దు..
- లేఖర్లు పెన్‌డౌన్‌తో నిలిచిన రిజిస్ట్రేషన్ల లావాదేవీలు..
- వెలవెలబోయిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు..



**కోసిగి, ఆగష్టు 31, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా పాలన మనుగడకు చేదోడు వాదోడుగా నిలిచే వనరులలో రిజిస్టార్ ఒకటి..ప్రభుత్వానికి నేరుగా ఆదాయాని సమకూర్చే సహజ వనరులలో ముఖ్యపాత్ర పోషిస్తున్న రిజిస్టార్ కార్యాలయాలోల రిజిస్టర్ లావాదేవీలు నిలిచిపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి కాస్తా గండి పడిందని చెప్పవచ్చు.. ఆస్తి లావాదేవీలకు సంబందించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త విధానం దస్తావేజు లేఖర్ల మనుగడ దెబ్బ తీసే విధంగా ఉందని దస్తావేజు లేఖర్లు ఆగ్రహం వ్యక్తం చేసారు.. దీంతో స్థానిక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద లేఖర్లు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన చేపట్టారు.. రాష్ట్ర దస్తావేజుల సంఘం పిలుపుతో జిల్లాలోని ప్రతి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద గురువారం కూడా దస్తావేజు లేఖర్లు పెన్‌డౌన్ చేసి నిరసన ప్రకటించారు.. దీంతో ఒక్క రిజిస్ట్రేషన్ కూడా జరగలేదు.. జిల్లాలోని సబ్ రిజిస్టార్ కార్యాలయాలు వెలవెలబోయాయి.. ఈ సందర్బంగా గురువారం కోసిగి దస్తావేజు లేఖర్లు నరసింహామూర్తి స్వామి, వెంకటేశ్వర్లు, జేరుబండ నరసింహులు, రాఘవులు మాట్లాడుతూ ప్రైమ్ 2.0 విధానంతో లేఖర్ల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వేలాది కుటుంబాల మనుగడ కష్ట సాధ్యమవుతుందని ఆవేధన వ్యక్తం చేసారు.. ముఖ్యంగా దస్తావేజు లేఖర్ల వ్యవస్థతోనే ప్రజల ఆస్తులకు రక్షణ ఉంటుందని అభిప్రాయపడ్డారు. కార్డు విధానం తో ఆస్తి లావాదేవీలు కంప్యూటరీ కరణ చేసినప్పటికీ లేఖర్ల వ్యవస్థతోనే ఆస్తి లావాదేవీలు నిరాటంకంగా జరుగుతున్నాయని తెలిపారు.. ప్రభుత్వం చేపట్టే సంస్కరణలు వాటిపై ఆధారపడి జీవించే వారి పొట్ట కొట్టే విధంగా ఉండకకూడదని హితవు పలికారు.. సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలలో ప్రస్తుతం సజావుగా సాగుతున్న కార్డు ప్రక్రియను యధాతదంగా అమలు చేయాలని డిమాండ్ చేసారు. పాత విధానంను స్వస్తి పలికి లేఖర్ల ప్రమేయం లేకుండా నిర్వహించే కార్డు ప్రైమ్ 2.0ను ప్రవేశపెట్టడం దారుణమన్నారు.. తరతరాలుగా లేఖర్ల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న దస్తావేజు లేఖర్ల మనుగడ ప్రశ్నార్ధకంగా మారిందని వాపోయారు.. ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా ఏకపక్షంగా ప్రైమ్ 2.0ను అమలు చేయాలని నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు.. నూతన విధానంలో ఆస్తి హక్కు కలిగిన వ్యక్తి ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు లేకుండా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లతో బ్యాంకు రుణాలు పొందాలన్నా క్రయ, విక్రయాలు జరపాలన్నా వాస్తవికతలో అనేక సమస్యలు ఎదురవుతాయన్నారు.. అలాగే ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను నకిలీ డాక్యుమెంట్లుగా సృష్టించేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని స్పష్టం చేసారు.. దస్తావేజు లేఖర్లు చేపట్టిన నిరసన సందర్భంగా జిల్లాలోని ఏ ఒక్క రిజిస్టార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్‌లు జరగక పోవడంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం సమకూరలేదు.. అయితే ప్రభుత్వం మరోసారి ఈ విషయాన్ని పరిశీలించి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.

# దేవాలయాల్లో దోపిడీ.. ముగ్గురు దొంగలు అరెస్టు



**నంద్యాల క్రైం, ఆగష్టు 31, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో ఇటీవల జరిగిన పలు దేవాలయాల్లో ఇళ్ళల్లో దొంగతనాలకు పాల్పడిన ఎరికల నల్లబోతుల నాగప్ప (పామిడిమండలం అనంతపురం జిల్లా) చప్పటి మణి అలియాస్ జావీద్ ఇ మ్రాన్ అనే దొంగలను అరెసు చేసి వారి నుండి నాలుగు తులాల చైన్, తులం బంగారు గాజులు, శిరివెళ్ళ మండలంలోని వెంకటాపురం గ్రామంలోని శివాలయం గుడిలో నాలుగు గంటలు, ఒక శివలింగం, నాగపడిగే, ఇత్తడి పాత్రలు, 4 అన్నం వండుకునే అండలు, అమ్మవారి వెండిచేతులు, తొడుగులు, అమ్మవారి ఇత్తడి పాదాలు, తొడుగులు, 6 దీపారాధన కుంజులు, అమ్మవారి చెవి పోగులు, 150 స్టీల్ ప్లేట్లు, ఒక రాగిబిందె, 6 ఇత్తడి గిన్నెలు, 4 రాగి చెంబులు, పెద్దహారతి పల్లెం, 6 స్టీల్ చెంబులు వీటి విలువ సుమారు రూ.80 వేలు. మహాదేవపురం సర్వనరసింహాస్వామి గుడిలో రూ.32,261లు, తాలూక పోలీస్‌స్టేషన్ పరిధిలోని పులిమద్ది గ్రామంలో అమ్మవారి బంగారు బొట్టుబిళ్ళ, బంగారు పొడక, ఎర్రటి రాయి, వెండికిరీటం, వినాయకుడి, వినాయకుడి ఎర్రటి రాయి వీటి విలువ రూ.34,241లు ఉంటుందని వీటిని స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు, ఆళ్లగడ్డ డిఎస్పీ వెంకటరామయ్య, శిరివెళ్ళ ఎస్ఐ చంద్రబాబు, ఎస్ఐ నరేష్ సిబ్బందితో కలిసి విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. నిందితులు దొంగతనాలతో పాటు కర్నూలు అనంతపురం, కడప, ప్రకాశం, హైదరాబాద్, కర్నాటక ప్రాంతాల్లోని దేవాలయాల్లో విగ్రహాలపై ఉన్న హుండిలను దొంగతనాలను చేసినట్లు తెలిపారు. ఏ-1 నల్లబోతుల నాగప్ప గతంలో సుమారుల 65 దొంగతనాల కేసుల్లో జైలుకు వెళ్లినట్లు తెలిపారు. మరో 10 కేసుల్లో సంవత ్సరం పాటు జైలు శిక్ష అనుభవించారు. ఏ-2 ముద్దాయి మణిపై గతంలో నాలుగు దొంగతనాలు కేసులు సదరు కేసులు ప్రస్తుతం కోర్టు విచారణలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని అన్ని పార్ధన స్థలాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతిరోజు రాత్రి సమయాల్లో వాచ్‌మెన్‌ను ఉండేలా చుసుకోవాలని అపరిచితులు కనబడితే వారి కదలికలపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. వ్యాపారులు దొంగసొత్తులు, అమ్మడం కొనడం చేయరాదన్నారు. సమావేశంలో హెడ్‌కానిస్టేబుల్ కృష్ణయ్య, నాగేంద్రుడు, కానిస్టేబుల్ కిరణ్‌కుమార్, శ్రీనివాసులు, నీలకంఠంలను ప్రత్యేకంగా జిల్లా ఎస్పీ అభినందించారు.

## పగిడ్యాలలో గడప గడపకు మన ప్రభుత్వం : ఎంఎల్‌ఏ ఆర్థర్



**పగిడ్యాల, ఆగష్టు 31, ప్రభాతవార్త :** పగిడ్యాల గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామ సచివాలయం -2లో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్‌ఏ తొగురుఆర్థర్ గురువారం పాల్గొన్నారు. సిసిరోడ్లు, డ్రైనేజి కాలువల నిర్మాణాలు తమ కాలనీలో చేపట్టాలనీ ఎంఎల్‌ఏ దృష్టికి కాలనీవాసులు తెచ్చారు. అదే విధంగాఅన్నిఅర్హతలున్నా ఇంటిపట్టాలు తమకు రాలేదని, అదేవిధంగా జగనన్నకాలనీలో ఇల్లు నిర్మించినా బిల్లులు రాలేదనీ ఎంఎల్‌ఏ కు విన్నవించారు. జగనన్న కాలనీలో కాకుండా సొంత స్థలంలో ఇళ్లనిర్మించుకునేందుకు అవకాశం కల్పించాలనీ కోరారు. స్పందించిన ఎంఎల్‌ఏ సమస్యలు తప్పనిసరిగా పరిష్కరిస్తామనీ హామీ ఇచ్చారు. అంగన్‌వాడీ కేంద్రాన్నిపరిశీలించారు. పిల్లలను ఏబిసిడీలు చప్పమనీ ఒక పిల్లవాడిని అడుగగా తప్పుచెప్పడంతో నేటిపిల్లలు రేపటి పునాదిరాళ్లని కావున వారికి చిన్ననాటినుండి మంచి భవిషత్తును తీర్చి దిద్దేందుకు పునాధివేయాలనీ సూచించారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న పిల్లకు ఏబిసిడిలు నేర్పించాలనీ అదే విధంగా వంటగదులు అపరిశుభ్రంగావుండకుండా పరిశుభ్రంగా వుండేవిధంగా చూసుకోవాలనీ, పౌషికాహారం అందించాలనీ అంగన్‌వాడీకార్యకర్తలను ఆదేశించారు. పాలమర్రి ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. జాతీయగీతం అలపించమనీ విద్యార్థిని కోరగా గీతం సక్రమంగా ఆలపించడకపోవంతో విద్యార్థినీ, విద్యార్థులకు దేశభక్తి పెంపొందించాలనీ విద్యార్థినీ విద్యార్థులకు రోజు ప్రేయర్ చేయిస్తున్నాలేదా అనీ ఉపాధ్యాయులను ప్రశ్నించారు. తప్పనిసరిగా విద్యార్థినీవిద్యార్థులకు జాతీయ గీతం పాటు ప్రతిజ్ఞ తప్పనిసరిగా నేర్పించాలనీ ఉపాధ్యాయులను ఎంఎల్‌ఏ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రహౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డిగారి రమాదేవి, తహశీల్దార్ ప్రకాష్‌బాబు, ఎంపిడిఓ బివి.రమణ, ఎంఈఓ పి.సుభాన్, మురళీమోన్‌రెడ్డి, ఈఓఆర్‌డి నాగేంద్రయ్య, పిఆర్‌ఎఈ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ శివకుమార్, ట్రాన్స్‌కో ఏఈ క్రాంతికుమార్, కెసికెనాల్ ఎఈ నరేష్, హౌసింగ్‌సూపర్‌వైజర్లు ప్రవీణ్, అనిల్, ఎపిఓ మద్దిలేటి, వెటర్నిఅసిస్టెంట్ స్మృతికీర్తి, డిప్యూటీ తహశీల్దార్ మురళీ, నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సగినేల వెంకటరమణ, వైకాపా నాయకులు గంగిరెడ్డిగారి చిట్టిరెడ్డి, విక్టర్, పెరుమాల జాన్, డాక్టర్ రాజు, ఇనాయితుల్లా, మైనార్టీ నాయకులు సుభాన్, తెలుగు వెంకటేశ్వర్లు, రామకృష్ణ, సుబ్బన్న, జంబులయ్య, ఉదయకిరణ్‌రెడ్డి, పండగ జయరామిరెడ్డి, వేల్ఫేర్ అసిస్టెంట్‌లు, వెలుగు సిబ్బంది, విఆర్‌ఓ నాగన్న, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, సచివాలయ సిబ్బంది. వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

# యువగళముపాదయాత్ర దెబ్బకు వైసిపిలో వనుకు



**కోవెలకుంట్ల, అగస్టు 31, ప్రభాతవార్త :** రాష్ట్రంలో యువకుడు అలుపెరుగని పోరాట ప్రతిమ కలిగిన నాయకుడు నారాలోకేస్ చేస్తున్న యువగళము పాదయాత్ర దెబ్బకు వైసిపిలో వనుకు పట్టిందని ఒక్క రోజులో ప్రారంబించిన యువగళము నేడు 200రోజులకు చేరుకుందని మాజీ యంయల్ఏ బిసి జనార్దనరెడ్డి అన్నారు. నారా.లోకేష్ చేపట్టిన యువగళము పాదయాత్ర 200 రోజులు చేరుకున్న సందర్బముగా అయనకు సంఘీబావముగా కోవెలకుంట్ల పట్టణంలోని పార్టి కార్యాలయంనుండి ఆర్టిసి బస్టాండు మీదుగా పాండురంగ స్వామి దేవాలయం వరకు పాదయాత్ర చేశారు అక్కడ దేవాలయంలో పాండురంగ స్వామికి పూజలు చేశారు అనంతరము కార్యకర్తలు లోకేస్ లోగోతో ఏర్పాటు చేసిన 200రోజుల కేక్‌ను అయన కట్ చేశారు అక్కడ పార్టి టౌన్ నాయకుడు మురళీ బిసిజనార్దనరెడ్డికి శాలువ కప్పి సన్మానించారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతూ వైసిపి అరాచకపు పాలనకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. మా నాయకుడు పాదయాత్ర ప్రారంబించగా ఏమి అవుతుంది మద్యలోనే అపి వేస్తాడని హేళన చేశారు కాని నేడు యువగళము దెబ్బకు వైసిపి నాయకుల వెన్నుప వనుకు పుట్టుతున్నద చెప్పారు. మా నాయకుడు చేత ఏమి కానపుడు మాకు అడ్డంకులు ఎందుకు సృష్టిస్తున్నారని ప్రశ్నించారు. చేతకాని వాడితో మీకు ఏమి పని మా దారిన మేము పోతాము కదా అలా కాకుండా వైసిపి కూసాలు కదులు తున్నాయి కాబట్టే మాకు అడుగు అడుగన అడ్డుతగులు తున్నారని చెప్పారు. మీరు ఎన్ని చెప్పిన వచ్చేది మా ప్రభుత్వమే ఇక చంద్రబాబును సియం కాకుండా ఎవరు అపలేరని చెప్పారు. మీరు అమ్మవడి అని చెప్పి నిబందనలతో దానికి తూట్లు పెడుస్తున్నారని చెప్పారు. మేము అదికారములోకి వస్తే తల్లికి వందనము పేరు ఇంట్లో ఎంత మంది ఉంటే అందరికి ఇస్తామని చెప్పారు. అలాగే ఏడాదికి 4సిలె ండర్లు ఉచితంగా అదిస్తామని చెప్పారు. 18సంవత్స రారలు నిండి ప్రతి మహిళకు ఆర్టిసి బసు ్సల్లో ఉచిత పాస , అలాగే నిరుద్యోగులకు రూ 3000 అందిస్తామన్నారు. అలాగే ప్రతి మహిళకు నెలకు రూ 1500అందిస్తామని చెప్పారు. రైతులకు ఏడాదికి రూ 20000అందించడము జరుగుతుందని చెప్పారు. అలాగే తల్లికి వందనపేరుతో ఇంట్లో ఎంత మంది ఉన్న అందరికి రూ 15000అందిస్తామని చెప్పారు. బాబుష్యూరిటి భవిషత్తు గ్యారెంటి కార్యక్రము నేట ఇనుండి నిర్వహిస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ యాడు చైర్మన్ గడ్డంనాగేశ్వరరెడ్డి రాష్ట్ర కార్యదర్శి గడ్డంరామకృష్ణారెడ్డి, అమడాల మద్దిలేటి, సౌదరదిన్నె బండల దస్తగిరి ,బాబు, గువ్వల సుబ్బారెడ్డి, మురళీ, రేవనూరు నరసింహారెడ్డి, బుచ్చన్న, పెద్దకొపెర్ల సర్పంచు వెంకటేశ్వరరెడ్డి కలుగొట్ల అర్జున్‌రెడ్డి, చిన్నకొపెర్ల వెంకటసుబ్బారెడ్డి, అబిరుచి మద్దిలేటి, బెలుంసురేష్‌రెడ్డి గుల్లదుర్తి శ్రీనివాసరెడ్డి కాతా బాస్కరరెడ్డి ధనంజయుడు, బిసినవేముల వుశేనయ్య, రాదాకృష్ణా, పెనుగొండ రాజశేఖరు, కటుబడి కులాయి, తదితరులు పాల్గొన్నారు.

# గుండె వైద్యనిపుణులు డా.చంద్రశేఖర్ పదవీ విరమణ

- డా.చంద్రశేఖర్ సాధించిన విజయాలు ఎంతో మందికి స్ఫూర్తిదాయకం
- ఎన్నో ప్రాణాలకు ప్రాణం పోసిన ప్రత్యేక దైవం
- వీరు చేసిన సేవలు ఘనమైన చరిత్ర




**కర్నూలు అర్బన్, ఆగష్టు 31, ప్రభాతవార్త:** అలాంటి మహోన్నత వ్యక్తి కార్డియాలజి విభాగాధిపతి డా.పి చంద్రశేఖర్ అని వైద్యులు, మేధావులు, కార్యక్రమానికివచ్చిన వారు ఆయన పదవీ విరమణ కార్యక్రమంలో కొనియాడారు. కర్నూలు వైద్యకళాశాల న్యూ లెక్చరర్‌గ్యాలరీలో అడిషనల్ పిఎంఈ అండ్ కార్డియాలజి విభాగాధిపతి డా.పి చంద్రశేఖర్ పదవి విరమణ గురించి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటరంగారెడ్డి మాట్లాడుతూ చాల మంది వైద్యులు డా.చంద్రశేఖర్ చేసిన సేవలు మరువలేమని ఈసందర్భంగా గుర్తుచేసుకున్నారు. వైద్యకళాశాల అడిటోరియంలో నిర్వహించిన సన్మాన సభ కార్య క్రమానికి డా.చంద్రశేఖర్ దంపతులకు పూలమాల, శాలువలతో ఘనంగా సత్కరించారు. డా.చంద్రశేఖర్ మాట్లాడుతూ నా పదవీ విరమణకు వచ్చిన ప్రతి వారికి పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతూ పదవీవిరమణ తరువాత కూడ అందరికి అందుబాటులో ఉంటానని వైద్యసేవలో నాకు కలిగినటువంటి అనుభూతి అందరితో పంచుకుంటానని వైద్యరంగం నాకు దైవంతో సమానమని ఆసుపత్రి, వైద్య కళాశాలలో ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతూ పేషెంట్‌లకు సేవ చేసే భాగ్యం కలిగిందని తెలియజేశారు. ఈకార్యక్రమానికి కర్నూలు వైద్యకళాశాల అడిషనల్ డిఎంఈ అండ్ ప్రిన్సిపాల్ డా.సుధాకర్, కెఎంసి వైస్ ప్రిన్సిపాల్ సాయి సుధీర్, డా.హరిచరణ్, డా.రేణుకాదేవి, సిఎస్ఆర్ఎంఓ డా.వెంకటేశ్వర్‌రావు, డిప్యూటి సిఎంఆర్ఓ డా.హేమనళిని, వైద్య అధ్యాపకులు రాధారాణి, డా.ఇక్బాల్ హుసేన్, ఆర్ఎంఓ వెంకటరమణ, డా.శ్రీరాములు, డా.మాధవి తదితరులు పాల్గొన్నారు.

## పుల్యాల సత్యనారాయణరెడ్డికి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి



**పగిడ్యాల, ఆగష్టు 31, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పుల్యాల సత్యనారాయణరెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. పగిడ్యాల లోని ఆయన స్వగృహంలో గురువారం ఆయన సోదరుడు పుల్యాల రాజశేఖరెడ్డి గురువారం కీ.శే. పుల్యాల సత్యనారాయణరెడ్డి శ్రద్ధాంజలి కార్యాక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ ఎంఎల్‌ఏ గౌరు చరితారెడ్డి, నంద్యాల జిల్లా టిడిపి మాజీ అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి, కీ.శే.పుల్యాల సత్యనారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్దాంజలి ఘటించారు. కీ.శే.పుల్యాల సత్యనారాయణరెడ్డి మంచి తనానికి మారుపేరు సహృదయుడని ఎంతో మందికి ప్రభుత్వ పథకాలుఅందించారనీ అయన సేవలు మరువలేమనీ, ఆయన స్నేహితులు సన్నిహితులు అయనకున్న అనుబంధాన్ని తీపిజ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. సీనియర్ నాయకులుచెరుకు అశోకరత్నం, జెడ్పీటిసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, ఎపిపి పుల్యాల నాగశేఖరెడ్డి, ఆర్‌సిరెడ్డి విద్యాసంస్థల అధినేత పుల్యాల రామచంద్రారెడ్డి, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అర్గనైజింగ్ కార్యదర్శి జయసూర్య, పుల్యాల వాసురెడ్డి, బొగ్గుల దామోదరరెడ్డి, నందికొట్కూరు మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మెన్ పలుచాని జనార్థనరెడ్డి, గడివేముల మాజీ జెడ్పీటీసి అనసూయమ్మ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పగడం శేఖర్, పాలమర్రి నాగరాజు, నర్సింహారెడ్డి, ఒగిలి శ్రీనివాసులు, నందికొట్కూరుమార్కెట్‌యార్డు మాజీ చైర్మెన్ కశ్వశంకరెడ్డి, గ్రామస్తులు పాల్గొని కీ.శే. పుల్యాల సత్యనారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలువేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బందుమిత్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టిడిపి విజయం సాధించడం ఖాయం



**ప్యాపిలి ఆగస్టు31(ప్రభాతవార్త):** రానున్న ఎన్నికలలో టిడిపి విజయాన్ని ఎవ్వరు ఆపలేరని, సైకిల్ విజయం సాధించడం ఖాయమని నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ ధర్మారం సుబ్బారెడ్డిలు అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర గురువారం రెండు వందల రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్యాపిలి పట్టణంలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానం నుండి సాయిబాబా ఆలయం వరకు టిడిపి ఆద్వర్యంలో పాదయాత్రను నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న వైకాపాకు ప్రజలు ఓటు ద్వార తగిన బుద్ధి చెపుతారని హెచ్చరించారు. రాష్ట్ర ప్రజలకు టిడిపి గ్యారంటి ఇస్తుందని స్పష్టం చేశారు. మేనిపేస్టోలోని హామీలను నేరవేర్చి పేదలకు అండగా నిలవడమే టిడిపి లక్ష్యమని తెలిపారు. డోన్ నియోజకవర్గంలో టిడిపి విజయానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో క్రమశిక్షణ కలిగిన సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఇంటింటికి వెళ్లి ఓటర్ల పరిశీలన కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో పూర్తి చేయాలని సూచించారు. సహజ వనరుల దోపిడి, భూ అక్రమణలకు వైకాపా నాయకులు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో టిడిపి అత్యధిక స్థానాలలో విజయం సాధించి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా అసెంబ్లీలో అడుగు పెడతారనే ధీమాను వ్యక్తం చేశారు. టిడిపికి కంచుకోటగా నిలిచిన ప్యాపిలి మండలంలో రానున్న ఎన్నికలలో అత్యధిక మెజారిటిని సాధించాలని కోరారు. అనంతరం టిడిపి నాయకులకు మహిళలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అంకిరెడ్డి, గొల్ల రామ్మోహన్, రామసుబ ్బయ్య, చిన్నసుంకయ్య, ఖాజాపీరా, ఎస్‌కె.వలి, గండికోట పెద్ద రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ అభిమతం

- పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి




**వెల్దుర్తి, ఆగస్టు31, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ అభిమతమని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. మండలంలోని లక్ష్మీనగరం(యల్.నగరం) గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఓపెన్ టాప్ జీప్‌లో ఆమె సమీర్‌రెడ్డితో కలిసి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. క్రేన్ సహాయంతో వైకాపా కార్యకర్తలు ఎమ్మెల్యేకు, సమీర్‌రెడ్డికి పెద్దగజమాలతో సత్కరించారు. గ్రామంలోని ప్రతి గడపకు ఎమ్మెల్యే తిరుగుతూ రేషన్‌బియ్యం, సంక్షేమఫలాలతో ప్రభుత్వం అందించే పథకాలు అందుతున్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్షాలైన తెదేపా, జనసేన పార్టీల నాయకులు యాత్రల పేరుతో తిరుగుతూ ప్రజలను మభ్యపెట్టేందుకు వస్తున్నారన్నారు. ప్రజల హృదయాల నుంచి జగనన్నను ఎవరు వేరు చేయలేరన్నారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఇఓఆర్డీ నరసింహులు, ఏపిఓ రాజు నాయక్, విదు ్యత్ ఏఇ రాఘవేంద్రప్రసాద్, ఇతర శాఖల అధికారులు, వైకాపా నాయకులు కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, బొమ్మిరెడ్డిపల్లి మధుసూధన్‌రెడ్డి, పుల్లగుమ్మి నాగార్జునరెడ్డి, రాధాక్రిష్ణారెడ్డి, శ్రీరాంరెడ్డి, నర్సాపురం క్రిష్ణారెడ్డి, బుక్కాపురం పరమేశ్వరరెడ్డి, బోయినపల్లి నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి, మాలిక్‌బాష, కలుగోట్ల రామాంజనేయులు, సచివాలయం సిబ్బంది, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలలుగా జీతాలు లేవు

- జీతాలు చెల్లించకుండా వేధిస్తే ఉద్యమిస్తాం -ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షులు

**నంద్యాల హాస్పటల్, ఆగష్టు 31, ప్రభాతవార్త:** పనిసర్దుబాటు అంటూ పదోన్నతుల పేరుతో బదిలీలు చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల మంది ఉపాధ్యాయులకు జీతాలు లేక పస్తులు ఉండే పరిస్థితి కల్పించిన ఈప్రభుత్వానికి ఉద్యమాలే శరణ్యమంటూ ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం ఎస్టీయు భవన్‌లో జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి అజాంబేగ్ మౌలాల అధ్యక్షతన ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపాల కృష్ణ, సహాధ్యక్షులు చంద్రశేఖర్, సాంకేతిక కమిటీ కన్వీనర్ నాగేంద్రకుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర ్భంగా వారుమాట్లాడుతూ మూడు నెలలుగా జీతాలు లేక నేడు రేపు అంటూ నిర్లక్ష్యం చేస్తే ఇక సహించేది లేదంటూ ఉద్యమానికి సిద్దమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రంలో 117 జీఓ ద్వారా మెర్జింగ్ పేరుతో ఉపాధ్యాయుల సంఖ్యను కుదించి కొరత సృష్టిస్తు ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ఉపాధ్యాయులను వివిధ యాప్‌లతో బోధనకు అటంకం కలిగిస్తు ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. ఉపాధ్యాయులను మనశాంతిగా పనిచేయనికపోవడం దురదృష్టకరమని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిరుద్యోగులకు డిఎస్సీ ద్వారా ఉద్యోగాలు కల్పించాలని వారు కోరారు. గతంలో ఎస్టీయు ఎన్నో హక్కులను ఉద్యమాల ద్వారా సాధించిందన్నారు. కార్యక్రమంలో నరసింహా, ప్రసాద్, శ్రీనివాసరావు, గోపాలకృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.